క్లుప్తంగా

వెండి ఆభరణాల వితరణ



వెండి ఆభరణాలను ఆలయ కమిటీకి అందజేస్తున్న దాతలు

కోవెలకుంట్ల: పట్టణంలోని అంకాలమ్మ చౌర స్తాలో వెలసిన మారెమ్మ ఆలయంలో అమ్మ వారి అలంకరణకు అవసరమైన వెండి ఆభర ణాలను దాతలు అందజేశారు. సోమవారం స్థానిక స్వామినగర్ కాలనీకి చెందిన మరియ రోజి, దాసు, వారి కుమారుడు, కోడలు ఓబు లేసు, స్నేహ దంపతులు రూ. 28 వేలు విలు వైన వెండి హారం, ముక్కుపుడక వితరణ చేశారు. రైతు సంఘం నాయకుడు కానాల రవీంద్రనాథరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గువ్వల రామకృష్ణారెడ్డి, మధుబాబు, ఉసే నప్ప, మైకేల్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పండ్లతోట సాగుకు వంద శాతం సబ్సిడీ



కేజీబీవీలో ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఏపీఓ

సంజామల: పండ్ల తోటలు, పూల తోటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ అందిస్తుందని ఏపీఓ రవి ప్రకాశ్ తెలిపారు. సంజామల కేజీబీవీలో బ్లాక్ ప్లాం టేషన్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరి శీలించారు. మండలంలో పండ్లతోటల సాగుకు 80 ఎకరాలు లక్ష్యంగా ఉందని దానిలో 74 ఎక రాలు నిర్ధారించామన్నారు. 59 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారని తెలి పారు. ఆసక్తి కలిగిన రైతులు ఈ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమాజ సేవతోనే మానవ జన్మకు సార్థకత



అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

బేతంచెర్ల: సమాజంలోని అట్టడుగు వారికి సేవ చేయడం ద్వారా మానవ జన్మకు సార్థకత చేకూ రుతుందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా ప్రధా న కార్యదర్శి రామచంద్రుడు, సీతారామాపురం సర్పంచ్ చిట్టి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమ వారం పట్టణంలోని శేషారెడ్డి ఆస్పత్రిలో లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు సహకారంతో రోగులకు, గర్భి ణులకు అన్నదానం చేశారు. వైస్‌ఎంపీపీ రంగ స్వామి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు సుధాకర్ రెడ్డి, సభ్యులు వలిబాషా, కేశాలు నాయుడు వన్నూర్, తిరుమలేష్, మాబువలి పాల్గొన్నారు.

పంటలు సాగు చేసిన రైతులకే యూరియా

కొలిమిగుండ్ల: పంటలు సాగు చేసిన రైతులకే యూరియా పంపిణీ జరుగుతుందని ఇన్‌చార్జ్ వ్యవసాయాధికారి నాగేంద్రప్రసాద్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో యూరియా పంపిణీపై తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఎస్‌ఐ గోవిందునాయక్‌తో కలిసి ప్రైవేట్ డీలర్లు, పీఏసీఎస్ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ప్రధా నంగా వరి సాగు చేసిన రైతులకు యూరియా పంపిణీలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. రైతు సేవా కేంద్రాలకు ఎంత మేర అవసరయో ఇండెం ట్ పంపించామన్నారు. యూరియా పంపిణీలో ఇబ్బందులు ఏర్పడితే ఫిర్యాదు చేయాలన్నారు.

28 నుంచి డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన

డోన్ టౌన్: డీఎస్సీలో ఎంపికైన వారి సర్టిఫికె ట్లను ఈ నెల 28వ తేదీ నుంచి పరిశీలించను న్నట్లు ఎంఈఓ ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి నుంచి సమాచారం వచ్చినట్లు చెప్పారు. అభ్యర్థులు అన్ని సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలని.. గురువారం ఉదయం 8 గంటల నుంచే వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నియామక ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వసూల్ రాజాలు!

- ప్రతి పనికి ఒక రేటు
- ఏ సర్టిఫికెట్ కావాలన్నా చేయి తడపాల్సిందే
- ఇన్‌చార్జ్ వీఆర్వోలతో గాడితప్పుతున్న పాలన
- స్థానికంగా అందుబాటులో ఉండని అధికారులు



బనగానపల్లె మండల రెవెన్యూ కార్యాలయం

బనగానపల్లె: గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వోలు) ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారనే ఆరపణలు వ్యక్తమ వుతున్నాయి. బనగానపల్లె మండలంలోని 26 రెవెన్యూ గ్రామాలకు 26 మంది వీఆర్వోలు ఉం డాల్సి ఉండగా, ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ ఇన్‌చార్జి వీఆర్వోలు విధులు నిర్వహి స్తున్నారు. అయితే, వీరు తమకు కేటాయించిన గ్రామాల్లో ఉండకుండా బనగానపల్లె రెవెన్యూ కార్యాలయానికే పరిమితం కావడంతో గ్రామస్తులు పనుల కోసం సుదూర ప్రాంతాలనుంచి ఇక్కడికి రావాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రధానంగా భూముల ఆన్‌లైన్ నమోదు, పాసుబుక్కులు, జనన–మరణ సర్టిఫికెట్లు, కుల–ఆదాయ ధృవీక రణ పత్రాలు, సరిహద్దుల తనిఖీ, ఫ్యామిలీ పింఛన్ వేరిఫికేషన్ వంటి పనులన్నీ వీఆర్వోల పరిధిలోనే ఉంటాయి. అయితే, వీటిలో దాదాపు ప్రతి పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి.

కలెక్టర్‌కు ఫిర్యాదులు

ఇటీవలే ఒక వీఆర్వో ఆన్‌లైన్ నమోదు కోసం రైతు వద్ద రూ.50వేలు డిమాండ్ చేశారన్న విషయం తీవ్ర విమర్శలకు దారి తీసింది. గత నెలలో వెంకటా పురం పరిధిలోని వీఆర్వో, పండ్లాపురం రైతు వద్ద పాసుబుక్కు ఇచ్చేందుకు రూ.20వేలు డిమాండ్ చేయడంతో పాటు సంతకం పోర్జరీ చేయడం బయ టపడింది. దీనిపై రైతు మీడియా ముందుకు వచ్చి జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో సంబంధిత వీఆర్వోను కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేయించారు. ఇంకా మరికొందరు వీఆర్వోలపై కూడా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి సిద్ధమవు తున్నట్లు సమాచారం. ఒకవైపు ఎరువులు దొరకక, పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు ఇబ్బం దులు పడుతుండగా, మరోవైపు వీఆర్వోల వేధిం పులు ఆగకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమ వుతోంది. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుని వీఆర్వోల అవినీతి, నిర్లక్ష్యాన్ని అరికట్టాలని, వీరిని కేటాయించిన గ్రామాల్లోనే విధులు నిర్వహించేలా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం



ప్రజలకు అవసరమైన పనులు చేయడం వీఆర్వోల విధి. డబ్బులు వసూలు చేసి నట్లు ఫిర్యాదు వస్తే ఆ వీఆర్వోపై చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం మండలంలో ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పోస్టులు భర్తీ అయ్యాక ప్రతి వీఆర్వో వారికి కేటాయించిన గ్రామాల్లో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటాం. ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకురావాలి. –నారాయణరెడ్డి, తహసీల్దార్, బనగానపల్లె

ఎరువులను అధిక ధరకు అమ్మితే చర్యలు





ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్, లక్ష్మీవెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

సంజామల: ఎరువులను అధిక ధరలకు అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేస్తామని తహసీల్దార్ అనిల్ కుమార్ హెచ్చరించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం సంజామలలో పలు ఎరువుల దుకా ణాల్లో తనిఖీలు చేశారు. విక్రయాల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహ సీల్దార్ మాట్లడుతూ.. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అధిక ధరలకు అమ్మితే రైతులు వ్యవసాయ అధికారు లకు, లేదా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. నకిలీ మందులు విక్ర యిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. యూరియా అధిక ధరలు అమ్మినట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ తహసీల్దార్ తులసికృష్ణ, వీఆర్‌ఓలు, పోలీసులు పాల్గొన్నారు.

రూ.12.50 లక్షల డీఏపీ విక్రయాలు నిలుపుదల

బనగానపల్లె: పట్టణంలోని లక్ష్మీవెంకటేశ్వర ఫర్టిలై జర్స్ ఎరువుల దుకాణాన్ని తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎస్‌ఐ కల్పన, ఏఓ సుబ్బారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. డీఏపీ బస్తా ఎమ్మార్పీ రూ.1350 విక్రయిం చాల్సి ఉండగా రూ.1400 విక్రయిస్తున్నట్లు గుర్తిం చినట్లు ఏఓ తెలిపారు. రైతుల ఫిర్యాదు మేరకు తనిఖీ చేశామన్నారు. అధిక ధరకు విక్రయించడం వల్ల 15 రోజుల వరకు రూ.12.50 లక్షల విలువైన 944 డీఏపీ బస్తాలను విక్రయించకుండా యాజమాని సుబ్రమ ణ్యంకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఘనంగా పల్లకీ సేవ



పల్లకీ సేవ నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

బనగానపల్లె: మండలంలోని పవిత్ర శైవక్షేత్రమైన యాగంటిలో సోమవారం స్వామివార్ల పల్లకీ సేవ ఘనంగా జరిగింది. స్వామివారికి విశేష పూజలు నిర్వ హించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ పాండురం గారెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ అర్చ కులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ

ప్యాపిలి: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌ఐ మధు సూదన్ సోమవారం ప్రజలకు మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగిం చే పీఓపీ విగ్రహాలను ప్రతిష్ఠించకూడదన్నారు. తద్వా రా నీటి కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. మట్టి తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో త్వరగా కరిగి పోవడంతో పాటు నీటిలో ఉండే ప్రాణులకు ఎలాంటి హాని ఉండదన్నారు. ప్రజలంతా మట్టి వినాయకులనే ఏర్పాటు చేసుకుని పూజించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరి ధిలో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, సుబ్బరా యుడు, ఓబులేసు మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వార్డుల్లో మౌలిక సదుపాయాల కొరత వేధి స్తోందన్నారు. వర్షాకాలం కావడంతో పలు కాల నీల్లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిల్వ చేరి దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, ఈఓపీఆ ర్‌డీ ప్రకాష్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు వెంకట సుబ్బయ్య, నవీన్, నరసింహులు, మురళీ, ఓబయ్య, రాజు, మద్దిలేటి పాల్గొన్నారు.

నీరుగారుతున్న లక్ష్యం

- వృథాగా పోతున్న చెరువు నీరు
- ఎమ్మెల్యే పరిశీలించినా చర్యలు శూన్యం



తూము నుంచి వృథాగా పోతున్న నీరు



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోట్ల (ఫైల్)

డోన్ టౌన్: మండలంలోని వెంకటాపురం తుమ్మల చెరువు (పల్లె చెరువు)లో నీరు వృథాగా పోతుండ డంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే అతిపెద్ద చెరువుల్లో ఒక టైన ఈ చెరువు నీటి నిల్వ సామర్థ్యం 25 అడు గులు. వర్షాలతో పాటు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు చేరడంతో చెరువు నిండిపోయి జలకళ సంత రించుకుంది. ఈ చెరువుతో డోన్, కృష్ణగిరి మండలా లకు చెందిన 13 గ్రామాల రైతులు దాదాపు 3 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. అయితే చెరువుకు ఉన్న రెండు ప్రధాన కాలువలు మరమ్మతులు లేక పోవడంతో పలుకలు తెగిపడి నీరు వృథాగా పోతుంది. లష్కర్ లేకపోవడం వల్ల కొంతమంది ఆకతాయిలు అనుమతి లేకుండా నీటిని కిందకు వదులుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నీరు వృథా అవుతోందని వెంకటాపురం, అబ్బిరెడ్డి పల్లె, గుమ్మకొండ, మల్లెంపల్లె తదితర గ్రామాల రైతులు ఇరిగేషన్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది.

రైతుల ఆందోళన

ఈ నెల 19వ తేదీ స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి తుమ్మల చెరువును సందర్శిం చారు. నీరు వృథాగా పోతున్న దృశ్యాలను ప్రత్యక్షం గా గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయితే వారం గడి చినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటి వృథా అరికట్టక పోతే వరి సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మలుపు వద్ద భయం.. భయం



మలుపు వద్ద ప్రయాణిస్తున్న వాహనాలు

కొలిమిగుండ్ల: కస్తూర్బా పాఠశాల సమీపంలోని మలుపు వాహనదారులను భయపెడుతోంది. రోడ్డు ఎత్తుపల్లంగా ఉండడంతో పాటు మలుపులు ఉండడంతో ఇక్కడికి వచ్చే సరికి ఎంతో జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన పరిస్థితులు ఏర్పడుతు న్నాయి. పైనుంచి వాహనాలు అతి వేగంగా వస్తుం టాయి. కింద నుంచే వాహనాలపైకి దూసుకొస్తు న్నాయి. ఇటీవల ట్రాక్టర్‌ను సిమెంట్ ట్యాంకర్ బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజిన్ తునాతునక లైంది. ఇక్కడ తరచూ వాహనాలు ప్రమాదాల బారినపడుతున్నాయి. అనంతపురం–అమరావతి జాతీయ రహదారి కావడంతో రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముడి సరుకు రవాణ చేసే వాహనాలు అతి వేగంగా వస్తుండడంతో కార్లు, బైక్‌లు నడిపే వ్యక్తులు అక్క డికి చేరుకునే సరికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. కస్తూర్బా పాఠశాల సమీ పంలో వేగనిరోధకాలు ఏర్పాటు చేస్తే పైనుంచి కిం దకు వచ్చే వాహనాల వేగాన్ని కొంత వరకు నియం త్రించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

విధుల్లో చేరిన ఎంపీడీఓ

బనగానపల్లె రూరల్: కొద్ది రోజుల నుంచి సెలవులో ఉన్న బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి(ఎం పీడీఓ) వెంకటరమణ సోమవారం తిరిగి విధుల్లో చేరారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వ హిస్తున్న సంజామల మండల డిప్యూటీ ఎంపీడీఓ రాధిక నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. కాగా ఎంపీడీఓ వెంకటరమణ ఈ నెల 31వ తేదీ పదవీ విరమణ చేయనున్నారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



ప్యాపిలి: అలేబాదుతండా సమీ పంలో సోమవారం కుక్కల దాడిలో గొ ర్రెపిల్లలు, మేక పిల్లలు మృత్యువాత పడ్డా యి. గ్రామానికి చెందిన రవీంద్రనాయక్ 20 గొర్రె పిల్లలను, 10 మేక పిల్లలను గ్రామ శివారులోని తన పశువుల పాకలో ఉంచాడు. ఎవరూ లేని సమయంలో పాకలోకి ప్రవేశించిన కుక్కలు..గొర్రె, మేక పిల్లలపై దాడి చేశాయి. జీవాల మృతితో తనకు రూ. 1.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

పందుల తరలింపు

డోన్ టౌన్: ప్రజా జీవనానికి ఆటంకంగా ఉన్న పందులను పట్టణ శివార్లకు తరలిం చేందుకు చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, సీఐ ఇంతి యాజ్ బాషా ప్రత్యేక చొరవ తీసుకుని పెంపకందారులతో సమావేశం నిర్వహించి పందులను పట్టణ శివార్లకు తరలించాలని ఆదేశించారు. సోమవారం పెంపకందా రులు పలు కాలనీల్లో తిరుగుతున్న పందులను తరలించేందుకు ఉపక్రమించారు. పందులను ఉంచుకోవడానికి ఊరి చివర ఇచ్చిన స్థలంలో నీటి సౌకర్యం కోసం బోరు ఏర్పాటు చేయాలని పందుల పెంపకందారులు కోరుతున్నారు.

చేయిచేయి కలిపారు.. గుంతలను పూడ్చివేశారు



పాఠశాల ప్రాంగణంలో వరద నీరు



మట్టితో గుంతలను పూడ్చివేసిన తర్వాత ఇలా

ప్యాపిలి: కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాచర్ల ప్రాథమిక పాఠశాల ప్రాంగణం చెరువును తలపించింది. వర్షాలు తగ్గినా వరద నీరు మాత్రం పాఠశాల ప్రాంగణంలో నిలువ ఉంది. దీంతో పాఠశాలలోకి వచ్చి వెళ్లేందుకు విద్యార్థులు, ఉపా ధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితిని గమనించిన గ్రామస్తులు చేయి చేయి కలి పారు. చెరువును తలపిస్తున్న పాఠశాల ప్రాం గణాన్ని మట్టితో పూడ్చివేసి విద్యార్థులకు సౌకర్య వంతంగా చేయాలనుకున్నారు. అనుకున్నదే తడు వుగా గ్రామస్తులంతా కలిసి ట్రాక్టర్ యజమానులకు ఈ విషయం చెప్పారు. స్పందించిన ట్రాక్టర్ యజ మానులు తమ ట్రాక్టర్ల ద్వారా దాదాపు 40 ట్రిప్పుల మట్టిని పాఠశాల ప్రాంగణంలోకి తరలించారు. గ్రామస్తులంతా కలసి ఈ మట్టిని చదును చేసి గుం తలను పూడ్చివేశారు. తమ పాఠశాలలో విద్యార్థులు పడుతున్న అవస్థలను చూసి దివాకర్ రెడ్డి, మనో హర్ రెడ్డి, గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు స్పం దించడంపై పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఉపా ధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఆగిన పనులు.. తప్పని అవస్థలు





అసంపూర్తిగా నిలిచిన 1వ అంగన్‌వాడీ భవనం, 2వ అంగన్‌వాడీ భవనం



పురాతన అద్దె భవనంలో నిర్వహిస్తున్న 1వ అంగన్‌వాడీ సెంటర్

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి పల్లె గ్రామంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు ఆగిపోవడంతో చిన్నారులు, అంగన్‌వాడీ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎ స్సార్‌సీపీ పాలనలో రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు ఒక్కోటి రూ.13.50 లక్షల చొప్పున మొత్తం రూ.27 లక్షల నిధులతో ప్రారంభించారు. అయితే ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడం తో పనులు నిలిచిపోయాయి. దీంతో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిర్మాణాలపై పట్టించుకో వడం లేదన్న ఆరోపణలు గ్రామ ప్రజల నుంచి విని పిస్తున్నాయి. ప్రస్తుతం గ్రామంలోని రెండు అంగన్ వాడీ కేంద్రాల్లో 1వ కేంద్రం 12 మంది చిన్నా రులతో పురాతన అద్దె భవనంలో కొనసాగుతుం డగా, 2వ కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం లోని గదిలో నడుస్తోంది. గత ఫిబ్రవరి వరకు నత్తన డకన సాగిన నిర్మాణం, మార్చి నుంచి పూర్తిగా ఆగి పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. నిధుల కొరత కారణంగా కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు సమాచారం.

మిగిలిన 20 శాతం పనులు

ఇప్పటికే సుమారు 80 శాతం పనులు పూర్త య్యాయి. మిగిలిన నిర్మాణం పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు కోరుతు న్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

భారతీయ సంస్కృతిని గౌరవించుకుందాం




మాట్లాడుతున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసులు

బేతంచెర్ల: "మనమందరం భారతీయులం, పండు గలు మనందరివి.. మన సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ ఉత్సవాలను జరుపుకోవాలని" డోన్ డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణం లోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు, ఎం పీడీఓ ఫజుల్ రహిమాన్, విద్యుత్ ఏడీ మధుసూదన్ రెడ్డి, నగర పంచాయతీ కమిషన్ హరిప్రసాద్ ఆధ్వ ర్యంలో హిందూ, ముస్లింలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడు తూ.. హిందూ, ముస్లింలు సోదరభావంతో ఎన్నో పండుగలు కలిసికట్టుగా జరుపుకుంటున్నారని తెలిపారు. వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు మొదలుకొని నిమజ్జనం వరకు ఉత్సవాలు విజయవం తం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. నిమజ్జనం రోజున ఉదయం విగ్రహాలు ఊరేగింపు ప్రారంభించి సాయంత్రంలోగా పూర్తి చేయాలని సూచించారు. డీజేలకు స్వస్తి పలికి కొత్త సంప్రాదా యానికి స్వాగతం పలకాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘంచి డీజేలు పెడితే సీజ్ చేస్తామని తెలిపారు.

వినాయక చవితికి సన్నాహాలు

- మండపాల ఏర్పాట్లలో బిజీ



కొలిమిగుండ్లలో మండపాన్ని ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు



వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న యువత

కొలిమిగుండ్ల: కుల మతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు వినాయక చవితి పండుగను జరుపుకునేం దుకు గ్రామాల్లో సన్నాహాలు మొదలయ్యాయి. ఇప్ప టికే పండుగ వాతావరణం నెలకొంది. కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లోని గ్రామాల్లో నిర్వాహకులు వినా యకులను కొలువుదీర్చేందుకు మండపాలను పోటా పోటీగా నిర్మిస్తున్నారు. వివిధ రకాల పుష్పాలు, తోర నాల అలంకరణతో పాటు విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి వివిధ రూపాల్లో ఉన్న వినాయకుని విగ్రహాలను తయారు చేయించారు. ఇప్పటికే కొంత మంది గణనాథులను తీసుకురాగా చాలా మంది మంగళవారం తీసుకొచ్చేం దుకు సిద్ధమయ్యారు. గ్రామాల్లో వాడవాడలా బొజ్జ గణపయ్యలు కొలువుదీరనున్నారు. బుధవారం వినా యక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాలను మండపాల్లో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేయను న్నారు. మూడు రోజుల పాటు విశేష పూజలు, సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నారు. చాలా చోట్ల అన్నదానం నిర్వహించను న్నారు. శుక్రవారం వినాయకుని విగ్రహాల నిమజ్జనం చేయనున్నారు.

ముమ్మరంగా మండపాల ఏర్పాటు

డోన్ టౌన్: వినాయక చవితి వేడుకలు ఈ నెల 27వ తేదీ ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. విగ్రహాల దగ్గర నుంచి మండపాలను సిద్ధం చేయడం, అలంకరణ, సామగ్రి కొనుగోలులో నిర్వాహకులు బిజీ అయ్యారు. సోమవారం కొందరు స్వామివారి విగ్రహాలను అట్టహాసంగా మండపాలకు తరలిం చారు. డ్రమ్స్, డీజే, యువత నృత్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు.

మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

అవుకు(కొలిమిగుండ్ల): వినాయక చవితి పండుగ సందర్భంగామండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అవుకు ట్రాన్స్‌కో ఏఈ ఫక్కీరయ్య తెలిపారు. మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించుకోవాలని సూచించారు. తీగలు జాయింట్ చేసే సమయంలో ఇన్సులేషన్ టేపులు వాడాలన్నారు. విద్యుత్ అలంకరణ చేసే సమయంలో సీరియల్ సెట్లు, డెకరేషన్ లైట్లు కట్టు కునేందుకు ఇనుప వస్తువులు కాకుండా కర్రలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థి తుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విగ్రహాలు ఏర్పాటు చేయరాదని చెప్పారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే విద్యుత్ సిబ్బంది సహకారం తీసుకో వాలని సూచించారు.

కలవరపెడుతున్న కల్వర్టులు



బీసీ బాలికల వసతిగృహం వద్ద కుంగిన కల్వర్టు

డోన్: పట్టణంలోని తారకరామన గర్ పెట్రోల్ బంకు వద్ద, రెవెన్యూ క్వార్టర్స్‌లోని బీసీ బాలి కల వసతిగృహం సమీపంలో ఉన్న కల్వర్టులు దుస్థితికి చేరుకు న్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది ద్విచక్ర వాహ నాలు, భారీ వాహనాలు సంచరించే ఈ ప్రధాన రహదారిలో కల్వర్టులు దెబ్బతింటే రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు సం భవించే అవకాశముందని చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో కుంగిన కల్వర్టులు గమ నించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు చొరవ చూపి యుద్ధ ప్రాతి పదికన వాటికి మరమ్మతులు చేపట్టి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాలని కోరుతున్నారు.